
కృష్ణప్రేమ




# కృష్ణ ప్రేమ

## నటీనటులు

| | | |
|---|---|---|
| శాంతకుమారి | — | రాధ |
| భానుమతి | — | చంద్రావళి |
| సూర్యకుమారి | — | నారద |
| జయగౌరి | — | రుక్మిణి |
| హైమావతి | — | సత్యభామ |
| పార్వతీబాయి | — | తల్లి |
| జి. వి. రావు | — | కృష్ణ |
| అద్దంకి | — | చందగోప |
| హిరణ్ణయ్య | — | విదూషకుడు |

సంగీతరావు, భీమారావు తదితరులు

మ్యూజిక్ :
సంగీతోపాధ్యాయ
జి. పెంచల నరశింహా రావు

స్టుడియో :
వేల్ పిక్చరు,
మదరాసు.

డైరెక్షన్ : హెచ్. వి. బాబు

*The Modern Printers, Madras.*

# కృష్ణప్రేమ

## కథాసారము

రాధకు కృష్ణునిపైగల ప్రేమ ఆదర్శప్రాయమైనది. అది మోక్షోపాయమగు అత్యధిక భక్తి. అయితే మూఢ ప్రపంచం రాధ ప్రేమను అర్థంచేసుకోలేక అపార్థం కల్పించింది. రాధను అనేకనిందలకు పాలుచేసింది కాని రాధ మాత్రం తనభక్తిలో చలించక దైవత్వం నిరూపించింది. రాధను బాగా అర్థంచేసుకున్నది ఒక రుక్మిణిమాత్రమే. ఈర్ష్యాళురాలగు సత్యభామ రాధను ద్వేషించింది. రాధ చెల్లెలగు చంద్రావళికూడా తన సోదరి నిర్మల ప్రేమను గ్రహించలేకపోయింది. చంద్రావళీ సత్యభామలు ఆ నిర్మలప్రేమను అర్థంచేసుకోలేని వ్యక్తులు. వీరిరువురూ తుదకు కృష్ణప్రేమయందలి పవిత్రతను ఏవిధంగా గ్రహించగలిగారో — ఆ విషయ నిరూపణమే కృష్ణప్రేమలోని కథా సామగ్రి.

ప్రపంచోద్ధారణానికై రాధ కృష్ణుని ప్రార్థించడముతో ప్రారంభమగుతుంది యీకథ. ప్రథమంలో రాధ తల్లికికూడా యీ ప్రార్థన వెగటుగా తోచి రాధను చీవాట్లు పెట్టుకుంది. తర్వాత శ్రీ కృష్ణ నిరాళ లీలాసందర్భాలతో నమ్మకం కుదురుతుంది.

చంద్రావళి భర్త చందగోపుడు. రాధాకృష్ణుల పేరు చెవితేచాలు మండిపడటానికి. గోకులానికి దూరంగా అతని కాపురం. గోకులంలో ప్రతియేటా ఒకయుత్సవం జరుగుతుంది. దానికి అందరూ పోగవుతారు. సత్యభామ రాధమీది యీర్ష్యచేత మొదట రానంటుంది. నారదుని బలవంతం మీద తర్వాత బయల్దేరుతుంది. మాటలసందర్భంలో చంద్రావళి నారదునితో తన్నుమాత్రం కృష్ణుడు మోహింపచేయలేడని ప్రగల్భాలాడుతుంది. నిజం నిలకడమీదకదా తెలియాలి. చంద్రావళి రాధభక్తిని వెక్కిరిస్తూ ఆ విడతో ఉత్సవస్థలానికి వెళ్లక నిలిచిపోతుంది. కృష్ణుడు ఆ విడదగ్గరకువచ్చి కళాశాస్త్రి పాఠాలు ప్రారంభించి పారితోషికంగా ఆ విడచే వెలేలువని చెంపదెబ్బ పుచ్చుకుంటాడు. యీ దృశ్యం రాధకంటబడి చెల్లెలిని మందలిస్తుంది.

ప్రస్తుతం చంద్రావళికి సర్వత్ర కృష్ణమయమే. శ్రీ కృష్ణప్రేమ చెల్లెలిని చక్కగా ఆవరించుకుంటూన్నందుకు రాధ చాలా సంతోషించింది. కృష్ణ ప్రేమే శాశ్వతానందాన్ని యిచ్చేదనిన్నీ తక్కినవన్ని అశాశ్వతమనిన్నీ చెల్లెలికి నొక్కి చెపుతుంది. ఆ సమయంలో కృష్ణుడు చందగోపుడుగా మారి యీలాంటి దుర్బోధలు చేస్తూన్నందుకు రాధను చీవాట్లుపెట్టి చంద్రావళిని లాక్కెళ్లుతాడు.

నారదుడు యీ కాస్తరహస్యాన్ని చందగోపుని చెవిలో వూదుతాడు. మహో ఉగ్రంగ బయలుదేరుతాడు చందగోపుడు కృష్ణునిమీదికి. కొంత దూరం వెళ్లినతర్వాత తన నిజతత్వం బయట పెడతాడు చంద్రావళియెదుట శ్రీ కృష్ణభగవాన్. ఇలా తన్ను మోసంచేసినందులకు నాలుగు చీవాట్లుపెట్టి వెళ్లిపోతుంది చంద్రావళి. ఆమె నిజభర్త ఎదురుపడగానే మళ్లా మాయల కృష్ణుడే యీలా వచ్చాడని తనభర్తను నిందించి వెళ్లిపోతుంది.

చందగోపుడు తనభార్యను తరిమివేయాలని అనుకొని వూరివారు ఒప్పుకోనికారణంచేత తానే వూరివిడిచి వెళ్లిపోతాడు. చంద్రావళికి కృష్ణునిపై ప్రేమ అధికమై రాధను తనతో ఉండటానికి రమ్మని సందేశం పంపిస్తుంది. ఈ సందర్భాన్ని వీలుచేసుకొని రాధవేషంతో కృష్ణుడు ఆమెతో కాపురంచేస్తూ కడపట తన్ను ఎరుగపరచి నిజమైన ప్రేమ స్త్రీపురుషభేదానికి అతీతమైందని నిరూపణచేస్తాడు. చంద్రావళి సంపూర్ణముగ్ధురాలై తన ప్రేమ అలాగే నిరంతరంగా యుండుటకు తెల్లవారికాకుండా యుండాలని కృష్ణుని వేడుతుంది. సూర్యునికడ్డంగా తన చక్రాన్ని పంపి సూర్యోదయం కాకుండా చేస్తాడు. లోకం అంధకారమయమగుతుంది. పెద్ద కల్లోలం బయలుదేరుతుంది.

నారదుడు తన మామూలు కలహపన్నాగం ప్రారంభించి కృష్ణునిమీదికి చందగోపుని రెచ్చకొట్టుతాడు. చంద్రావళితో చక్కగా ముచ్చటగా కాపురం చేస్తూన్న కృష్ణునివద్దకు సత్యభామదేవిగారిని తీసుకువస్తాడు. ఎంత హంగామా అయినా జరుగుతుంది, అయితే కృష్ణుడు అక్కడయుంటాడా? చందగోపుడు ఏంచేస్తాడు? ప్రపంచానికి ఏమగుతుంది? రాధాకృష్ణుల ప్రేమయందలి పవిత్రతను, సత్యభామా చందగోపాదులు ఎలాగ్రహించగలిగారు? వీటినన్నిటిని వెండితెరపై అత్యద్భుతంగా చూపించి కృష్ణప్రేమ మిమ్ములను ఆశ్చర్యచకితులనుచేసి ఆనందవార్ధిలో ముంచుతుంది.

# కృష్ణప్రేమ

## పాటలు, పద్యములు

రాగం-సామ మిశ్రమం] రాధ [తాళం-ఆది

సాకి॥ నీ ప్రేమ మహిమా-తెలియనివారై
ఏమో అందురూ-వారికి జ్ఞానోదయము
కలిగించరాదా-కృష్ణా—

పల్లవి॥ ఊదుము కృష్ణా-మోహన మురళిని
ఊదుము కృష్ణా-పావన మురళిని
మోద జలధిని-నీదగ నాహో ॥ఊ॥

అ। పల్లవి॥ నీ దయను-లోకములు తెలిసికొని
మేల్కొనగ-కరుణాపయోనిధి ॥ఊ॥

చరణం॥ నీ చరణములు సేవించుటయే నా చరితార్థమూ
నీ నామాక్షర-ధ్యానామృతమే జీవన భాగ్యమహో
నీ ప్రేమయే జగదాధారము నిఖిలము నీవే నీవె దేవా ॥ఊ॥

రాగం-బిల్హారి] కృష్ణుడు [పద్యం

సర్వసర్వంసహాచక్రసార రాధ
సకల భువనైక జీవనాధార రాధ
ప్రబల బ్రహ్మాండ ముఖ్యసూత్రంబు రాధ
ప్రకృతియే రాధ దానిసామ్రాట్టు రాధ
రాధ లేకున్న యేదియులేదు జగతి
నీవునున్ లేవు నేలేను నిజము సత్యా॥

రాగం-ధనాసరీయమన్] చందగోప, చంద్రావళి, గోపకుడు [తాళం-దాద్రా

చంద : చిల్కా-పల్కా-లేదానా
కుల్కాతు నాతోను-పల్కరించగ రావె
గిల్కా-గిల్కా- మాని పల్కరించగ రావె ॥చి॥





చంద్రా : ఆ..............................................................

చంద : కల్కీచిల్కాల కొల్కి-జిల్గాచెంగావి గట్టి
చిల్కాలరవికదొడగి-చిల్కాసుందరిలాగా ॥చి॥

చంద్రా : అందాచందాల బావా(బావ) నువ్వు
చందామామాలాంటీ చక్కానివాడ గావ ॥అం॥
అందూసందూలేక-అందర్లో నను బిలచి
సుందరి సుందారియాని-సుద్దూలాడబోకు—

గోప : చుక్కాల చందురుడ గావా(బావ) మా
యక్క నీకుపక్కానుంటె-చుక్కాల చందురుడ గావా
చక్కానైన చిన్నబావ-రొక్కావైనవాడ గావ
మా యక్కాయాడి నీవుపాడ రొక్కావటానందమాయె ॥చి॥

రాగం-శ్రీరాగము] **రుక్మిణి** [పద్యం

కృష్ణుడన్నను నిర్మల ప్రేమమూర్తి
ప్రేమయే తాను తాగాని ప్రేమలేదు
అందరా ప్రేమలో భాగహారులగుదురు
అందరిని గాచు నొకరీతి అతని ప్రేమ॥

రాగం-మాండు] **గోవుల కాపరి** [తాళం-జప్‌తాల్

పల్లవి॥ తూరుపూ శికరాన సూరుడూ పొడిశాడు
యేగిరము రావేమె మా గోవుతల్లీ
యేగిరము రావేమె మా గోవుతల్లీ ॥తూ॥

అ॥ పల్లవి॥ నీ పొదుగునమ్ముకొనె మా పల్లెలున్నాయి
నీ పొదుగునమ్ముకొనె మా పాణమున్నాది
దరమదేవత గావె పరుగునా రావే-పరుగునా రావే॥

రాగం-సారంగ్ మిశ్రమం] **చంద్రాళి, చందగోప** [తాళం-కైర్వా

చంద్రా : సేరనీ మగవారు-తీరాబ్ధి చిలికారు
కాబట్టె మునుముందు-గరళాము పుట్టె॥

చంద : కట్టుళ్ళు జారంగ-కష్టాలు తీరంగ
స్వేచ్ఛగా తిరుగాడి-వస్తాము రావే॥





చంద్రా : నీటూగోటూ చూపి-సాటేలేదంటారు
మాటలే సుమ్మమ్మ-మగవారీ గొప్పా॥

చంద : (మాటలు) యేంటేయ్ మొగోళ్ళమీదసాగిస్తున్నావ్
(కీర్తన) మాపైన పడతావు-కోపము నీకేలా
(మాటలు) చూచావా యెంతపొద్దెక్కిందో
(కీర్తన) ఈ పాటలన్నీ నీ ఆపూ నీవికనైన॥

చంద్రా : (మాటలు) యేంచెయ్యమంటా వేంటి

చంద : (మాటలు) యేంచెయ్యామంటానా ? ఎగర్లాడమంటా

చంద్రా : నాగోల నీకేలా-నీ గొంగడిదిగోనూ నీ గొంగడిదిగోనూ—

చంద : (మాటలు) ఆహాహా చల్ది చక్కామేడుంది

చంద్రా : (మాటలు) అదిగదిగో కుదురుమీద కూచుంది

రాగం-మాల్‌కౌస్ మిశ్రమం] **నారద** [తాళం-కైర్వా-ఆది

పల్లవి॥ నీ మహిమ నెన్నతరమా
నిఖిలలోక నాథా కృష్ణా ॥నీ॥

అ॥ పల్లవి॥ నీ పదవాసులా-నిష్కారణముగ
నిందించినవారిని దండించెదు ॥నీ॥

చరణం॥ సాధులబాధకు వేదనగాంచెదు
సాయముచేయగ సరగునపోదువు ॥నీ॥

రాగం-మాండు జిల్లా] **నారద** [తాళం-త్రితాల్ కైర్వా

పల్లవి॥ గోకుల విహారీ-మురారీ
గోవర్ధనధారీ.......................................... ॥గో॥

అ॥ పల్లవి॥ మాయానాటక-సూత్రధారీ
మానవజన సంతాపహారీ ॥గో॥

చరణం॥ గోపీమండల సంతతహారీ
పపసమూహా విదారి శౌరి ॥గో॥





రాగం-మిశ్రబహార్] నా ర ద [తాళం-త్రిపుట-రూపక్

పల్లవి॥ పాహిమాం దేవా

పాహి పాహిమాం ॥పాహి॥

అ॥ పల్లవి॥ పాహిమాం-జగదేకరక్షా

పాహిమాం-కరుణాకటాక్షా ॥పాహి॥

చరణం॥ స్నేహభావము తోడనైనా వైరిద్వేషము చేతనైనా

నిన్నుదలచెడి వారినందర మన్ననలదేలించు దక్షా ॥పాహి॥

రాగం-లలిత్ పంచమ మిశ్రమం] నా ర ద [తాళం-త్రితాల్

పల్లవి॥ నీ సరిదేవత లేరీయేరీ

నటనసూత్రధారీ.................................. ॥నీ॥

అ॥ పల్లవి॥ దాస జనావళీ-దయతో కాచెదు

దోషులకాలను రాసెదవాహా ॥నీ॥

చరణం॥ వేదములకు నీపాదముపట్టుక రాదుగదా విలువా-అయినను

ఏదియునేరని వానిగనాడుదు వాదనకా యిదిశౌరీ ॥నీ॥

రాగం-మాండు] గోపకులు, గోపికలు [తాళం-త్రితాల్

గోపకులు }
గోపికలు } రేపే వస్తాడంట గోపాలుడూ

మాపే వస్తాడంట గోపాలుడూ

గోపాలుడూ-మా గోవిందుడూ

వేణుగోపాలుడూ-ముద్దుగోపాలుడూ

చిన్నిగోపాలుడూ-మా గోవిందుడూ ॥రే॥

గోపకులు : రేపోమాపో వచ్చి-మాపల్లె గోవులను

కాపాడబోతాడు-మాపాలి దేవుడూ ॥రే॥

రాగం-ఉదయరవిచంద్రిక] చ ం ద్రా వ ళి [తాళం-త్రితాల్

పల్లవి॥ నవ్వులా......పువ్వులా-నవ్వులా యివి నీ పువ్వులా

నవ్వులా పువ్వులా ఓలలా యివి నీ ॥న॥

అ॥ పల్లవి॥ వయసుతెచ్చిన వింతలా ఇవి వాసనల తూలింతలా

తేనెకై ఊరింతలా ఒక తేటికై కేరింతలా ॥న॥





రాగం-యమన్] రా ధ [తాళం-కైర్వా

పల్లవి॥ ఇదే ఆనందమూ-ఆహాహా-ఇదే ఆనందమూ

ఈ వేళే చాలావేడుకా-ఇదే ఆనందమూ॥

అ॥ పల్లవి॥ కృష్ణుడాహా యిటురాగానే వనమూజనమూ కేరినదే

తేలియాడెనే-గోకులమంతా వేణుగానమునే వినీ ॥ఇదే॥

చరణం॥ తీవె నవ్వే-మావి నవ్వే

గోవులూ నవ్వినవే-హా............

ప్రకృతియంత కడుపారగ నవ్వే

బాసెను చీకాకు లోకాలకూ ॥ఇదే॥

రాగం-కాఫి మిశ్రమం] గో పి క లు [తాళం-దాద్రా

పల్లవి॥ గోపాలుడే-వేణు గోపాలుడే

మా గోపాలుడే-ముద్దు గోపాలుడే ॥గో॥

అ॥ పల్లవి॥ కేరినాడే గడుసు మీరినాడే

సాదారిగాచి దోబూచి ఆడినాడే ॥గో॥

చరణం॥ చేరవచ్చి గుసగుసలూ చెప్పినాడే

మంచిదారిచూపి రమ్మంటు కోరినాడే ॥గో॥

రాగం-సురట్] గోపకులు, గోపికలు [తాళం-దాద్రా

పల్లవి॥ గిరిని గోటికొనన్ మీటితివా గోపబాలకా ॥గి॥

అ॥ పల్లవి॥ తనకు పూజలుపోగా-కినుకనింద్రుడు రాగా

జడివానలుగా రాళ్లుకురియ కాచినాడుగా ॥గి॥

చరణం॥ అదిగాద మురళిమ్రోతా-ఇదిగాద చిలిపిచేతా

ఎదురేగుదమా పాటలుపాడుదమా

తనుచేరిన మనవారిని కనులారగజూడా

తనివితీరుటదేమో మనసుకోరుటదేమో

ఆహా యేమిచోద్యమో ॥గి॥

రాగం-సూర్ దాస్ మల్హార్-సురట] [తాళం-త్రితాల్

పల్లవి॥ జేజేలయ్యా జోహారు (కృష్ణ) ॥జే॥





అ॥ పల్లవి॥ కొంచెముతలపై పింఛముకదలిన
పంచభూతములు ప్రపంచమంతా
సంచలించునని సజ్జనులందరు-ఆ
పింఛమునకిదే-జే-జే-జే-జే ॥జే॥

రాగం-భ్యాగ్] గోపకులు [తాళం-దాద్రా

పల్లవి॥ రారాద ఆటలాడిపోరాదా (కృష్ణ)
ఒకసారైన పాడకూడదా ॥రా॥

అ॥ పల్లవి॥ మోమైన చూపించ రావా (ముద్దు)
ఒకసారైన మాటాడవా కృష్ణ

చరణం॥ జోడువీడంగ చూడనేల పాడిగాదయ్యా గోపబాలా
కోర్కెలీడేర కావవిదిమేలా వేణుగోపాల పావనశీలా ॥రా॥

రాగం-సురట్] గోపికలు [తాళం-దాద్రా

పల్లవి॥ కాళీయునీ పడగలపై ఆడినవాడే
మముగాచినవాడే-మహా వీరుడుకాడే
మన గోపబాలుడే ॥గి॥

రాగం-మాండు] గోగోపకులు [తాళం-త్రితాల్

పల్లవి॥ సరియౌ చెక్కిట నెమలిపింఛమూ
యెక్కడుంటెనే-చెలియా యెక్కడుంటెనే
సఖియా యెక్కడుంటెనే పింఛము యెక్కడుంటెనే
యెక్కడుంటెనే యెవరితో నక్కియుంటివే

అ॥ పల్లవి॥ ఇకదాచనేల కృష్ణునితో చేరియుంటివే
చేరియుంటివే సుఖమూ చూరగొంటివే

రాగం-దేసి] రాధ [తాళం-దాద్రా

పల్లవి॥ మోహన మురళివాడా శిఖిపింఛము గలవాడా
తగదేమో మమున్ చూడా వనమాలికవాడా
మాపాలిదేవు డాతగడా మముజూడా
చిరునవ్వులవాడా రావబిరానజూడా ॥గి॥





రాగం-సాము మిశ్రమం] చంద్రావళి [తాళం-దాద్రా

పల్లవి॥ ఊగవే-ఊగవే-ఉయ్యాలా
ఓహోహో-ఓహోహో-ఉయ్యాలా ॥ఊ॥

అ॥ పల్లవి॥ వూగూ లోకాలన్ని
జోగి తూగేలాగా ॥ఊ॥

చరణం॥ ఈడా యీ భూమినీ-ఆడా ఆకాశాన్నీ
కాలితో తన్నూ-నీకేలా యీ బంధాలు ॥ఊ॥

రాగం-కాఫి-సరస్వతి] రాధ [పద్యం

వేరునకెన్నిలేవు మనప్రేమలు మూడుదినాల ముచ్చటల్
మారును తారుమారగును మాయముగున్ నశియించునింతలో
వారకదివ్యమై పరమపావనమై సకలాతిరిక్తమై
ధారుణినిల్చు శాశ్వతము నిత్యమునొక్కటి కృష్ణప్రేమరో॥

రాగం-కమాచ్ జిల్లా] చందగోప [తాళం-దాద్రా

పల్లవి॥ యెగిరి యెగిరిపోతాది యీ ప్రేమాబండి
యెగిరి యెగిరిపోతాది మా ప్రేమాబండి
యెగిరెగిరీ-ఆహా-యెగిరెగిరీ-ఓహో యెగిరెగిరీ-వావ్వా ॥యె॥

అ॥ పల్లవి॥ చేరచేరవచ్చి నీవూ-చేయిమీద వేసుకుంటే
మురచినదదియేమో మనసుకొస్తాదీ ॥యె॥

చరణం॥ ఒళ్లుఒళ్లు తాకగానే-జల్లుమంటాదేమో బండీ
ఒళ్లుమరచి వేగంలో యెల్లిపోతాదీ (తన)
బిరబిర బిరబిర ఆహోటా ఆడుకొంటాది
ఆడుకొంటాదీ-యెంతో పాడుకొంటాదీ ॥యె॥

రాగం-మిశ్ర సారంగ్] చందగోప, చంద్రావళి [తాళం-దాద్రా

చంద : ఎక్కడున్నావే పిల్లా-ఎక్కడున్నావే
దిక్కులన్ని వెదికాను-ఒక్కసారి కానరావు ॥ఎ॥





చంద్రా : చందమామ చలువలోన-చెంగలువా రంగులోన
మల్లెతావి జల్లులోన-మంచిపాట మలుపులోన
నక్కివున్నావోయ్ బావా దాగివున్నావోయ్ నీ ॥చె॥

చంద : చెట్టులన్ని యెక్కినాను-గుట్టలన్ని చుట్టినాను
చుట్టుపట్ల చూచినాను-పుట్టలన్ని వెదికాను ॥చె॥

చంద్రా : కొండవాగు గొంతులోన-చిగురుమావి పగరులోన
మింటిచుక్క మిణుకులోన-కంటిపాప కడుపులోన
నక్కివున్నావోయ్ బావా దాగివున్నావోయ్ నీ ॥చె॥

రాగం-భీంపలాస్ మిశ్రమం] చంద్రావళి [తాళం-కవాలి

పల్లవి॥ న్యాయమా యిదీ నీకూ ॥న్యా॥

అ॥ పల్లవి॥ నీపైనెంతో కోపమెయైనా నాపైనే నీమనసన్నావే
ఘోరమా నిందలలో ద్రోసీ మాయమేటికి జేసితో కృష్ణా ॥న్యా॥

చరణం॥ నేరములేకా తల్లినిబాసీ దూరమైతినా భర్తకుగాకా
లోకములో నిలామనాలా నాతల నేనింకా పడాలా ॥న్యా॥

రాగం-మాండు మిశ్రమం] చందగోప [తాళం-కవాలి

పల్లవి॥ యాడనేబుద్దీ-జీవా చూడవే సుద్దీ.......... ॥యా॥

అ॥ పల్లవి॥ ఆడదాన్నీ నమ్మిధరలో
పాడుగానీవాడు గలడా ॥యా॥

చరణం॥ కోడతాచునుకూడ నమ్మ నీడనైనా నమ్మ గానీ
ఆడదాన్నినమ్మి నీవొక గాడిదవు కాబోకుసుమ్మా ॥యా॥

రాగం-భ్యాగ్ మిశ్రమం] చంద్రావళి [తాళం-కవాలి

పల్లవి॥ ఆహా-ఆహా నాసోదరి సాదరికేరే ॥ఆ॥

అ॥ పల్లవి॥ ఇక నేవెతయూ కనరాదుగదా ॥ఆ॥





చరణం॥ ఆటలాడగ-పాటలుపాడా
హాయి నూరెల తూగాడా ॥ఆ॥

2 అలకైనను-పూలకునైనా నీళ్లు తేనైనా
జోడుగానూ-తాను నేనూ హాయిచేయుదు మే ॥ఆ॥

రాగం-మాండుజిల్లా] కృష్ణుడు [తాళం-త్రితాల్

పల్లవి॥ ఇదియే ప్రేమసామ్రాజ్యమో కోమలీ కనుమి దేవాలీ ॥ఇ॥

అ॥ పల్లవి॥ పరులేరు దీనిగనలేరూ వినజాలరు యీ మహిమా
కనుమావినుమా యిట కాలబేధమేమి లేదహో ॥ఇ॥

చరణం॥ పుపుదేనెల సోనలతో మలయానిల వీచులతో
యెలతేటుల పాటలతో ఇట నన్నివేళల వసంతంబే ॥ఇ॥

రాగం-మిశ్ర కాఫీ] చంద్రావళి, కృష్ణుడు [తాళం-త్రితాల్

చంద్రా : ప్రకృతియంతయును ప్రేమస్వరూపమె
ప్రేమను గనుగొనరేలా, కృష్ణా
ప్రేమను గనరేలా భువిలో ప్రేమ తెలియరేలా ॥ప్ర॥

కృష్ణ : స్వార్థపరులు యీర్ష్యాభావంబున
స్థానమెరుగలేరూ ప్రేమా స్థానమెరుగలేరూ
సర్వభూత సమభావము తెలిసిన
స్వర్గ సుఖమె కాదా ఆహా స్వర్గసుఖమె కాదా

చంద్రా } ప్రేమయె సుఖమూ ప్రేమయె సర్వము
కృష్ణ } ప్రేమయె స్వర్గము కాదా ప్రేమయె స్వర్గము కాదా ॥ప్ర॥

రాగం-భైరవి] నారద [తాళం-కైర్వా

పల్లవి॥ కేళీలోలా కృష్ణ గోపాలా
లీలానందముకుందా లీలానందముకుందా ॥కే॥

అ॥ పల్లవి॥ చీకటిబాధకు లోకాలన్ని
చీకాకందగ చిరునగవేలా-చీకాకందగ చిరునగవేలా—

## దేవతలు

రాగం-దుర్గ] [తాళం-త్రితాల్

పల్లవి॥ విజయీభవా-ప్రకృతిమాతా భువనార్చితా-అజవందితా ॥వి॥

అ॥ పల్లవి॥ జయదేవి మాయా- జగదావనీ
సురలోకపూజ్యా- చరణాంబుజా ॥వి॥

## నారద

రాగం-కమాచ్] [తాళం-త్రితాల్

పల్లవి॥ ధన్యులమైతిమి గోపాలా ॥ధ॥

అ॥ పల్లవి॥ కనులారగ నీ కరుణగాంచితిమి ॥ధ॥

చరణం॥ కుమతుల గర్వము-సమసిపోయినది
విమల ప్రేమకు-విజయము కలిగెను ॥ధ॥

2. అపోహాలన్నీ-అణగిపోవగా
ప్రేమకు పట్టము-గట్టమాచితిమి ॥ధ॥

:: మంగళం ::




The Modern Printers, 98, China Bazaar Madras.




## SYNOPSIS

Radha's love for Krishna is supreme Bhakthi. It is the love of Libera-
as revealed by Lord Krishna But Radha's Love was misunderstood in
life. But she stood all onslaughts and revealed the Divinity of
na's Love. Satyabama is jealous of Radha and hates her while
mini alone understands Radha.

Chandravali, sister of Radha hates Krishna as Krishna in her opinion is
onsible for Radha leading a lonely life. Krishna now try with the help
Narada to reveal, his love by using this time the mortals as they are
. Radha and Chandravali themselves.

Chandagopa the husband of Chandravali hates people even to
tion the names of Radha and Krishna. The people at Gokul annually
orm a festival to which Krishna is always invited.

Narada meets Chandagopa and Chandravali and in their conversation
t Gokul festival makes Chandravali remark that given a chance she
d prove that there is one girl who cannot be won over Krishna's viles.
dravali's mother comes to invite them. Chandagopa refuses to come
e sends his wife much against his will.

Krishna and his party arrive at Gokul, as also Chandra. The festival
place in all splendour. Chandravali does not attend the festival.
na disappears from the festival and comes where Chandravali is and
to be friendly. Chandravali resents and as Krishna pursues her she
hard. This Radha and Narada see.

Krishna with the help of Narada makes use of this incident and
es a most interesting drama in which the whole world is disturbed in
manner that even Devas and Rishis are made to rush to Brahma for
nation. In the end Brahma explains the significance of Radha and
dravali as Sakthi and Maya and all that happened is Leela of Krishna
ve the purpose of his avatar.

See the interesting incidents of the picture yourself and be thrilled
revelation of Krishna Prema.